పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# ప్రయాణికుల విశ్రాంతి భవనమా లేక పార్కింగ్ స్థలమా..

## అధికారుల మాటలను బేఖాతరు చేస్తున్న వాహన యజమానులు



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,జులై 16**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో రింతాడ ప్రయాణికుల విశ్రాంతి భవన ఆవరణం వాహనాల నిలుపుదల చేసే పార్కింగ్ అడ్డాగా మారింది. అధికారులు ప్రయాణికుల విశ్రాంతి భవనం ప్రాంగణంలో వాహనాలు నిలుపుదల చేయొద్దని పలుమార్లు హెచ్చరించినప్పటికీ అధికారుల మాటలను బేఖాతరు చేస్తూ నిత్యం పెద్ద పెద్ద వాహనాలు నిలుపుదల చేస్తుండడంపై అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు వాహన యజమానులపై మండిపడుతున్నారు. తక్షణమే వాహనాలను ప్రయాణికుల విశ్రాంతిభవన ప్రాంగణంలో తొలగించాలని లేకుంటే ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



### కోతకు గురైన సంగడ రోడ్డును వెంటనే

# మరమ్మతులు చేయాలి

**జియో టవర్ పైప్ లైన్ కొరకు తీసిన గోతులు ప్రమాదకరంగా మారాయి**

**గతంలో వివిధ పత్రికలలో వచ్చిన కథనాలపై స్పందించని ఆర్ అండ్ బి అధికారులు**

**-మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు సిరగం భాగ్యవతి**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 16**

జియో టవర్ గుత్తేదారుల నిర్వాకం వల్ల చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ కోతకు గురి అవుతున్నాయని, దీనికి తోడు ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆ మార్గంలో ప్రయాణిస్తున్న వాహన చోదకులు రాకపోకలకు భయాందోళనకు గురవుతున్నారు. వాహన చోదకులు ఈ రోడ్ల కోత వల్ల తీవ్ర అవస్థలు పడుతున్నారు. ముంచంగిపుట్టు మండలంలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లన్నీ కోతకు గురవుతున్నాయి. జియో టవర్ నిర్మాణ పనుల సమయంలో రహదారి ప్రక్కన గుత్తేదారులు జియో పైప్ లైన్ కొరకు గోతులు తీయడం, వాటిని సరిగ్గా మట్టితో పూడ్చకపోవడంతో వర్షం పడినప్పుడులా రహదారి ప్రక్కన ఉన్న గోతులన్నీ నీటితో కొట్టుకుపోతుందని ముంచంగిపుట్టు మండలం ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు సిరగం భాగ్యవతి అన్నారు. మంగళవారం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలం, వనుగుమ్మ పంచాయతీ, సంగడ సరిహద్దు రహదారులలో జియో టవర్ నిర్మాణ పనుల్లో భాగంగా జియో టవర్ గుత్తేదారులు రహదారుల రోడ్డు పక్కన తీసిన గోతులన్నీ వర్షం వల్ల మట్టి కొట్టుకుపోతుందని, దీని వల్ల రహదారులు కోతకు గురవడం వల్ల వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. గతంలో ఈ కోతకు గురైన రోడ్డు పూడ్చలని వివిధ పత్రికలలో వచ్చిన కథనాలపై ఆర్ అండ్ బి అధికారులనుండి కనీస స్పందన లేదన్నారు. ఈ మార్గం గుండా ప్రయాణం చేయాలంటేనే ప్రాణాలు అరచేతులు పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుంది అన్నారు. సోమవారం పాఠశాలకు విద్యార్థులను తీసుకొచ్చిన వాహనం జియో టవర్ నిర్మాణ పనుల సమయంలో తీసిన గోతుల్లో దిగిపోవడం వల్ల పిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. సంగడ సమీపంలో కోతకు గురై కుంగిపోయి ప్రమాదకరంగా మారిన రోడ్డును జియో టవర్ నిర్మాణ పనుల గుత్తేదారులు, ఆర్ అండ్ బి అధికారులు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆమె ఆమే కోరారు. జియో టవర్ గుత్తేదారుల నిర్వాకం, ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏమైనా జరగరాని ప్రమాదలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని, వెంటనే ఈ రహదారులకు మరమ్మత్తులు చేపట్టాలని ఆ ప్రాంతవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వనుగుమ్మ, సంగడ, పనస గ్రామస్తులు పాల్గొన్నారు.



### కార్మికుల శ్రమను జలగ రూపంలో తమ రక్తాన్ని పీల్చేస్తున్న

# సెంట్రల్ ఫార్మసీ యాజమాన్యం

**కలెక్టరేట్ సాక్షిగా సెంట్రల్ ఫార్మసీ గౌతమ్ అరాచకాలు**

**మా విద్యార్హత అసలు పత్రాలు మాకు ఇప్పించండి**

**సెంట్రల్ ఫార్మసీ మాకు బాకీ ఉన్న నెలసరి వేతనాలు తక్షణం చెల్లించాలి.**


**మా బ్రతుకులతో ఆట్లాడుతున్న గౌతం పై కఠిన చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, మరియు లేబర్ కమిషనర్ మా జీవితాలు మీ చేతుల్లోనే**



**విశాఖ, పెన్ పవర్, జులై 16**

కని పెంచి విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులు చేసిన తల్లిదండ్రులకు ఎంతో కొంత సాయంగా ఉందామని పొట్ట చేతబట్టి డిగ్రీలు సంకన పట్టి ఉద్యో గం కోసం విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం పలాస నర్సీపట్నం, అరకు, పాడేరు, నుంచి పట్నానికి వచ్చిన విద్యార్థి విద్యార్థులు, జాబ్ మేళాలో అష్ట కష్టాలు పడి ఉద్యోగం సంపాదిస్తే విశాఖ సిటీ నడిబొడ్డున కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సెంట్రల్ ఫార్మసీ జాబ్ మేళాలో ఉద్యోగం ఇచ్చినటువంటి సెంట్రల్ ఫార్మసీ యాజమాన్యం వీరి జీవితంతో ఆడుకుంటుంది,ఉద్యోగం ఇచ్చే టప్పుడు ఒక మాట చేరిన తర్వాత తమ విశ్వ రూపం చూపిస్తున్న సెంట్రల్ ఫార్మసీ సంస్థ, ఉద్యోగంలో చేరే టప్పుడు 150 00 జీతం అని చెప్పి, మీకు తిం డి ఉండడానికి నివాసము అన్ని మేము ఫ్రీగా కల్పిస్తాం, దానితోపాటు మిమ్మల్ని ఫార్మసిస్ట్ గా తయారు చేయడానికి కావలసిన శిక్షణ కూడా మేమే ఇస్తాం అని , 08 గంటలు పని సమయం అని చెప్పి 12 గంటలు మాతో పని చేయించు కోవడమే కాకుండా డ్యూ టీ అయిపోయిన త ర్వాత ఫోన్ చేసి మరి మర లా డ్యూటీ కి పిలిచే వారు ఇప్పుడే డ్యూటీ చేసి వచ్చామని చెప్పిన మాట వినకుండా బలవంత న్న డ్యూటీకి అర్ధరాత్రి




అపరాత్రి అనకొండ తీసు కు వెళ్లేవారు, డ్యూటీ లోకి వెళ్ళిన తర్వాత మానసికంగా,మహిళలుము అని కూడా చూడ కుండా శరీరంపై వేయ కూడని చోట చేతులు వేసి మమ్మల్ని హింసించే వాడు,ఉద్యోగంలో చేరిన తర్వాత మీరు ఉద్యో గంలో సరిగా డ్యూ టీ చేయలేదు మీరు తినడా నికి మీ నివాసానికి, బాధ్యత లేకుండా పని చేసి నందుకు అనేక సాకులు చెబుతూ,ఎవరైనా ఎ దురు తిరిగి మాట్లాడితే వారిని హింసిస్తూ, మీ రు మా దగ్గర అన్ని మూసుకొని పని చేయాల్సిందే మేము ఇచ్చిందే జీతం నాది ఇక్కడ పెత్తనం అంతా నేను చెప్పిందే వేదం, గౌతమ్ తన విశ్వ రూపం చూపించేవాడు, చేతిలో నెల రాబోయే సరికి జీతం కింద ?6,000 ఇస్తున్నారు,ఆ సో మ్ము కూడా ఈ నెల ది వచ్చే నెల 20 వ తారీకు దాటిన తర్వాత ఇచ్చేవారు, ఉద్యోగంలో చేరేట ప్పుడు మా యొక్క విద్యార్హత అసలు పత్రాలని వారు లాక్కుని వారి దగ్గర ఉంచుకొని మమ్ము లను నానా చిత్రహింసలు పెట్టారు, చెరువులో మనిషి దిగితే జలగలు రక్తాన్ని పిలుస్తాయి కానీ ఇక్కడ మనిషి రూపంలో ఉన్నటువంటి సెంట్రల్ ఫార్మసీ సిబ్బంది మా రక్తాన్ని జలగల రూపంలో వెట్టిచాకిరి చేయించుకుని మమ్మల్ని హింసించే వాడు పోలీసులకు చెప్పిన మా యజమాన్యా న్ని నన్ను ఏం చేయలే రు మేము డబ్బుతో ఏ పనైనా చేయగలవు అని పలికేవాడు గౌతమ్ తల్లిదండ్రుల తో చెప్పుకుందాం అంటే మిమ్మల్ని ఉద్ధరిస్తామని చెప్పి పట్నం వచ్చాం ఇప్పుడు మాకు ఇలా బాధ కలుగుతుందని చెబితే మ మ్మల్ని ఏ విధంగా చూస్తారని భయమేసి అటు తల్లిదండ్రులకు ఇటు మిత్రులకు చెప్పుకోలేక పోతున్నాం, ఉద్యోగ సమయంలో మమ్మల్ని మానసికంగా శారీరకంగా ఈ సెంట్రల్ ఫార్మసీ కి మేనేజర్ బాధ్యతలు నిర్వహిస్తున్న గౌతమ్ మా పై ఈ విధంగా ప్రవర్తిస్తున్నారు, గౌతమ్ చేస్తున్న అరాచకాలు భరాయించలేక కొన్ని సమయంలో మానసికంగా, ఏమైనా చేసుకుందామా అన్నం తగా వేదన పడుతుండే వారం, కానీ చేసేదేమీ లేక ఎంత కాలం నెట్టుకొచ్చాం మాలోని చైత న్యం వచ్చి కలెక్టర్ కి మా గోడు రాతపూర్వ కంగా విన్నవించుకున్నాం. ఇకనైనా సరే ఇటువం టి వారి పై లేబర్ డిపార్ట్మెంట్, కలెక్టర్, పోలీస్ కమిషనర్ మా అసలు సర్టిఫికెట్లు మాకు ఇప్పిం చి ఇకపై ఎవరికి ఇటువంటి అన్యాయం జరగ కుండా వీరిపై కఠినమైన చర్యలు తీసుకుం టారని మేము అందరం చేతులెత్తి మరి వేడు కుంటున్నాము.

### "జాజుల బంధ" గిరిజనుల ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం



# పాఠశాల తెరుచుకోలేదు...

# పౌష్టికాహారం కానరాలేదు...!

**కొయ్యూరు పెన్ పవర్ జూలై 16:**

"సరైన రోడ్డు లేదు. గ్రామంలో నెలలు తరబడి పాఠశాల తెరుచుకోలేదు, గర్భిణీలకు బాలింతలకు అంగనవాడి ద్వారా అందాల్సిన పౌష్టికాహారం కాన రాలేదు"అంటూ మండలంలోని మూలపేట పంచాయితీ మారుమూల జాజుల బంధ గిరిజనులంతా జిల్లా కలెక్టర్కు వాట్సాప్ ద్వారా చేసిన ఫిర్యాదుతో అధికార యంత్రాంగం లో కదలిక వచ్చింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంఈఓ లు రాంబాబు బోడం నాయుడు తదితరులు మంగళవారం జాజుల బంధ గ్రామానికి వెళ్లి విచారణ నిర్వహించారు. ఈ విచారణలో రీఓపెనింగ్ నుండి పాఠశాల తెరుచుకోలేదని, మిడ్ డే మీల్స్ అందించలేదని నిర్ధారణ అయింది. నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (ఎన్ హెచ్ ఆర్ సి) ఆదేశాల మేరకు గ్రామాన్ని సందర్శించిన అప్పటి జిల్లా కలెక్టర్ పాఠశాలను మంజూరు చేశారు. కాగా ఈ పాఠశాల రీఓపెనింగ్ అనంతరం తెరుచు కోకపోవడంపై గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు నివేదిక అందించుచున్నట్టు విచారణ అధికారులు తెలిపారు. ఇలా ఉండగా గ్రామంలో సుమారు 20 మంది వరకు గర్భిణీలు బాలింతలు, ఉన్నప్పటికీ అంగన్వాడి కేంద్రం లేక సుదూరంలో ఉన్న కొండసంత గ్రామం వెళ్లి తీసుకోవలసిన పరిస్థితి ఉందని, దీనితో పౌష్టికాహారం అందని ద్రాక్షలా మారిందని గ్రామానికి చెందిన వెంకటరావు, మర్రి కామేష్ తదితరులు ఆరోపించారు. ఇక తమ గ్రామ రోడ్డు నిర్మాణానికి రూ. 73 లక్షలు నిధులు మంజూరు అవ్వగా ప్రోక్లెయిన్ తో అరకొరగా చేసి, రూ 29.9 లక్షలునిధులు డ్రా చేసుకున్నారని, గతంలో బైకులు నడిచే రోడ్డు, ఇప్పుడు నడవడానికి కూడా వీలు లేకుండా తయారైందన్నారు. గతంలో జాజుల బంధ, నీళ్ల బంధ, పిత్రి గడ్డ, పెద్ద గరువు గ్రామాలకు చెందిన గిరిజనులు అంతా చందాలు వేసుకుని రోడ్డును నిర్మించుకునే ప్రయత్నం చేసామన్నారు. తమ గ్రామ సమస్యలపై జిల్లా కలెక్టర్ స్పందించి స్వయంగా పరిశీలించి రోడ్డు నిర్మాణనికి చర్యలు తీసుకోవాలని జాజుల బంద గిరిజనులు కోరుతున్నారు.

# ఆదివాసీలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**జ్వరం వస్తే కచ్చితంగా రక్తపరీక్ష చేయించుకోవాలి -దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు**







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 16**

ఆదివాసీలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని,జ్వరం వస్తే కచ్చితంగా రక్త పరీక్ష చేయించుకోవాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ధర్మపురంలో చిన్నపిల్లలు జలుబు,దగ్గు, జ్వరాలతో బాధపడుతున్నారని ఆశా కార్యకర్త ఇచ్చిన సమాచారంతో వైద్యాధికారి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి10 కిలోమీటర్లు వాహనంలో వెళ్లి,అక్కడి నుంచి మూడు కిలోమీటర్లు వైద్య సిబ్బంది కాలినడకన ప్రయాణించి ధర్మపురం గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలో వివిధ రోగాలతో బాధపడుతున్న చిన్నారులు, పెద్దలు 90 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వర బాధితులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులతో వైద్యాధికారి డీకే హిమబిందు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎపిడమిక్ సీజన్ కావడంతో గ్రామాల్లో జ్వరాలు, అతి సారా,దగ్గు,జలుబు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. జ్వర బాధితులు సమీపంలో ఉన్న ఆశా కార్యకర్త,ఏఎన్ఎం కి సమాచారం ఇస్తే గృహానికి వచ్చి రక్త పరీక్ష నిర్వహిస్తారు అన్నారు. మలేరియా వ్యాధి నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వాడాలన్నారు. చలితో కూడిన జ్వరాలను నిర్లక్ష్యం చేయరాదని,తక్షణమే ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందాలన్నారు. ఆదివాసీలు జ్వరాలు ఇతర రోగాలకు పసర మందులు,నాటు వైద్యం చేయించుకోరాదన్నారు. పసర మందు,నాటు వైద్యం వల్ల వ్యాధి తీవ్రమవుతుందని,కొన్ని సందర్భాల్లో ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందన్నారు. గిరిజనులు కాచి వడబోసిన నీళ్లను తాగాలని, వేడి ఆహారం తీసుకోవాలన్నారు. నిలువ మాంసాహారము తీసుకోరాదు అన్నారు. గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు ఎక్కడ నిల్వ ఉండకుండగా చేసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన చికిత్స అందుబాటులో ఉందని,వైద్య సిబ్బంది వైద్యాధికారి అన్నివేళల రోగులకు అందుబాటులో ఉంటారని ఆమె తెలిపారు. రోగులు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే గర్భిణీలు తరచు వైద్య పరీక్షలు చేయించుకుంటూ ఆసుపత్రిలోనే ప్రసవం పొందేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి హెచ్ ఈఓ పోతురాజు,ఏఎన్ఎం ఈశ్వరి, శోభ పాల్గొన్నారు.

# క్రిటికల్ అంగన్వాడీ కేంద్రాలను గుర్తించండి

**అంగన్వాడిలు సరిగా పని చేయకపోతే సంబంధిత సూపర్వైజర్, సిడిపిఓ మీద చర్యలు**

**అంగన్వాడీలకు సరుకులు సరిగా అందించని డీలర్లపై చర్యలు -బాల్య వివాహాలు నియంత్రణపై అవగాహన కల్పించండి**



23,24



**స్టాఫ్ రిపోర్టార్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై16**

జిల్లాలో మొబైల్ కనెక్టివిటీ, రోడ్డు కనెక్టివిటీ,సూపర్వైజర్, సిడిపిఓ ఖాళీలు,పిల్లలు హాజరు తక్కువ,సప్లై పాయింట్ నుంచి దూరం,గ్రోత్ మానిటరింగ్,మెటర్నల్ ఇన్ఫాంట్ మోర్టాలిటీ,తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని క్రిటికల్ కేంద్రాలను గుర్తించాలని వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరం నుండి అంగన్వాడి కార్యకలాపాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పలు సూచనలు జారీ చేశారు.ముఖ్యంగా పౌష్టికాహారం సరఫరా పై ఆరా తీశారు.అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కార్యకర్త సరిగా పనిచేయనట్లు దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.వారిపై విచారణ జరిగాక తప్పు జరిగిందని నిర్ధారణకు వచ్చినప్పటికీ సంఘాల ద్వారా ప్రెజర్ చేస్తే సంఘాల లీడర్లపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ముందుగా జిల్లాలో సగటు హాజరును అడిగినప్పటికీ సూపర్వైజర్, సిడిపిఓ,పిడి సరిగా స్పందించకపోవడం,డాటా లేకుండా హాజరు కావడంపై కలెక్టర్ అసహనాన్ని వ్యక్తపరిచారు.తదుపరి సమావేశానికి ఆఫ్లైన్ ఆన్లైన్ హాజరును డేటా రూపంలో సమర్పించాలని ఆదేశించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో సరఫరా చేస్తున్న పది రకాల పౌష్టికాహారాలపై బాగుంది లేదా బాగోలేదు అనేది గుర్తించి ర్యాంకింగ్ ఇవ్వాలని సూచించారు.ర్యాంకింగ్ ఆధారంగా కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పౌష్టికాహార నిల్వలకు అవసరమైన స్టోర్ రూమ్లను గుర్తిస్తే కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలకు సరుకులు సరిగా సరఫరా చేయటం లేదని, అమ్ముకుంటున్నారని, గడువు తీరిన సరుకులను అందిస్తున్నారని పలు ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో సరుకుల ర్యాంకింగ్ తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పలువురు సిడిపివోలు మాట్లాడుతూ సరఫరాల సమస్య ఉందని,ఎండియు వాహనం రావడం లేదని, బయోమెట్రిక్ వేసిన తర్వాత సరుకులు పంపడం లేదని, పలుచోట్ల డీలర్ల సమస్య ఉందని,కొన్నిచోట్ల వంట నూనె సరఫరా సరిగా లేదని,గుడ్లు నాణ్యత బాగోలేదని,తదితర అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.కలెక్టర్ స్పందిస్తూ నాణ్యతలేని వస్తువులను వెనక్కి పంపించాలని సూచించారు. అదేవిధంగా సరుకుల పంపిణీకి సంబంధించి ప్రతి మండలంలో ముగ్గురు సిబ్బందితో బృందాన్ని ఏర్పాటు చేసి సరుకులు సరఫరా చేయని వారి వివరాలను దృష్టికి తీసుకు వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎండియూ ఆపరేటర్ రాకపోతే వారిని తొలగించడం జరుగుతుందని,సరుకులను సరిగా సరఫరా చేయని డీలర్లపై కూడా చర్యలు తీసుకుంటామని

**టొంగికోట పాఠశాల భవనం పై కూలిన భారీ వృక్షం**

## పాఠశాల భవనం నేలమట్టం

**సెలవు రోజు కావడంతో పాఠశాలలో విద్యార్థులు లేకపోవడం వల్ల తప్పిన పెను ప్రమాదం.**

**హుటా హుటిన సంఘటన స్థలంలో చేరుకున్న విద్యాశాఖ సిబ్బంది సిఆర్ పి అనిల్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయుడు రామకృష్ణ.**

**నూతన పాఠశాల భవనం ఏర్పాటు చేయాలి -పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మర్రి రాజు.**









**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 16**

పాఠశాల భవనం పై భారి వృక్షం కూలడంతో పాఠశాల భవనం ఒక భాగం నేలమట్టమయ్యాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, వనభసింగి పంచాయితి, టొంగికోట మండల ప్రాథమిక పాఠశాల భవనం పై భారీ వృక్షం కూలడంతో భవనం నేలమట్టం అయ్యాయి. మంగళవారం సెలవు రోజు కావడంతో పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుడు పాఠశాలలో లేకపోవడంవల్ల పెను ప్రమాదం తప్పింది. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు చెట్టు మొదలు తడిచి ఉండడం, చిన్నపాటి గాలికి పాఠశాల భవనం పై భారీ వృక్షం కూలడంతో భవనం పూర్తిగా ధ్వంసమయ్యాయని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మర్రి రాజు, గ్రామస్తులు దేసీది తిరుపతి, హరికృష్ణ, గణపతి తెలిపారు. పాఠశాల నిర్వహించిన రోజుల్లో ఇలా జరిగి ఉంటే మా పిల్లల పరిస్థితి ఏమై ఉండేదో అని, సెలవు రోజు ఇలా కావడం వల్ల అందరు ఊపిరి పీల్చుకున్నామని పిల్లల తల్లిదండ్రులు భయాందోళనకు గురయ్యారు. పాఠశాల భవనం పై చెట్టు పడిన విషయం తెలియగానే హుటాహుటిన మండల విద్యాశాఖ సిబ్బంది సిఆర్పి అనిల్, పాఠశాల ఉపాధ్యాయుడు సీసా రామకృష్ణ టొంగికోట పాఠశాలకు చేరుకుని జరిగిన ఘటనని పరిశీలించారు. తదనంతరం వారు మాట్లాడుతూ ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టి తీసుకెళ్తామని తెలిపారు. జరిగిన ఘటనను అధికారులు ప్రభుత్వం స్పందించి వెంటనే నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గిరిప్రదక్షిణం ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

**శ్రీస్వామివారి పుష్పరథం తిరిగే మార్గంలో 5 డ్రోన్ కెమెరాలతో వీడియోలు**

**శ్రీ స్వామివారి భక్తి గీతాలు వినిపించేలా ఏర్పాట్లు**

**-కొండచుట్టూ మార్గములో ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో గస్తీలు**







**సింహాచలం, పెన్ పవర్, జూలై 16**

శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం గిరి ప్రదక్షిణం మరియు ఆషాడ పౌర్ణమి చందన సమర్పణ 21వ తేది ఆషాడ పౌర్ణమి శ్రీ స్వామి వారి 4వ విడత చందన సమర్పణ సందర్భముగా ముందు రోజు 20వ తేదిన శనివారం గిరి ప్రదక్షణం జరుగుతుందని, దీనికి సుమారు రూ.4 నుండి రూ.5 లక్షల మంది భక్తులు గిరి ప్రదక్షణం చేస్తారని ఈవో శ్రీనివాస్ మూర్తి తెలియజేశారు. శనివారం ఉదయం నుండి భక్తులందరూ "సింహగిరి" చుట్టూ సుమారు 32 కిలోమీటర్లు దూరం ప్రదక్షణం చేస్తారని, సింహాచలం కొండదిగువ తొలిపావంచా మొదలుకొని పాదయాత్ర ప్రారంభించి, అడవివరం జంక్షన్ మీదుగా, ముడసర్లోవ, హనుమంతవాక జంక్షన్, విశాలాక్షి నగర్, అప్పుఘర్, ఎమ్.వి.పి.కాలనీ డబుల్ రోడ్డు మీదుగా వెంకోజిపాలెం, ఇసుక తోట, హెచ్.బి. కాలనీ, సీతమ్మధార, అల్లూరి సీతారామరాజు విగ్రహం, డి.ఎల్.బి. క్వార్టర్సు, మాధవధార, మురళీనగర్, ఆర్.బి. ఆఫీస్, ప్రహ్లాదపురం, శ్రీనివాసనగర్, గోశాల మీదుగా తిరిగి శ్రీస్వామి వారి కొండదిగువ తొలిపావంచా వద్దకు చేరుకుంటారని అన్నారు. ఈ సందర్భముగా తేది.20.07.2024, శనివారం సాయంత్రం సుమారు గం.4.00లకు శ్రీ స్వామివారి మూర్తులు పుష్పరథంలో వేంచేసి, వేద, నాథ, వాయిద్య, భక్త బృందములతో పుష్పరథయాత్ర ప్రారంభమగును. శ్రీయుత వ్యవస్థాపక ధర్మకర్త వారు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, వైదిక పెద్దలు పుష్పరథ యాత్రను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించెదరు. సాయంత్రం గం.4.00లకు ప్రారంభమైన పుష్పరథయాత్ర గిరి తిరిగి రాత్రి 10.00 గం.లకు తొలిపావంచా వద్దకు చేరుకుంటుందన్నారు. తొలిస్థానంగా పెద్ద భక్తులు కొబ్బరి కాయలు కొట్టుటకు ఎటువంటి అసౌకర్యము కలుగకుండా సుమారు 50 వరకు క్యూలైన్లు, 80 ఇనుప రెడ్డర్స్ ఏర్పాటు చేసి గిరి ప్రదక్షిణ ప్రారంభించుటకు తగు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తదుపరి కొత్త మాట్ రోడ్డు వద్ద శ్రీ స్వామి వారి నమూనా ఏర్పాటు చేసి భక్తులు కొబ్బరి కాయలు కొట్టుటకు గాను 20 ఇనుప గెడ్డర్స్ ఏర్పాటు చేయబడును. ఇప్పుఘర్ వద్ద తాత్కాలిక టాయిలెట్స్ 40 వరకు, మెడికల్ క్యాంప్, ఎల్.ఐ.డి.లైట్స్- 60, ఒక జనరేటర్ తో ఏర్పాటు చేయుట జరుగును. పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం కూడా ఏర్పాటు చేయబడును. భక్తులకు స్నానాలు ఆచరించు అప్పుఘర్ వద్ద భద్రతా దృష్ట్యా 20 మంది గజ ఈతగాళ్ళు 3 షిఫ్టులలో ఏర్పాటు చేయుట జరుగుచున్నది. శ్రీ స్వామివారి గిరిప్రదక్షిణం చేయు భక్తుల సౌకర్యార్థము, కొండదిగువన ఈ క్రింది ప్రదేశములు నందు ప్రత్యేకముగా కంట్రోల్ రూములు ) కలశం జంక్షన్, 2) అడివివరం, 3) హనుమంతవాక, 4) అప్పుఘర్, 5)మాధవదార మరియు 6)%శ్రీఐఊ%. వద్ద ఏర్పాటు చేయుట జరుగుచున్నది. మాధవధార వద్ద తాత్కాలిక టాయిలెట్స్ 40 వరకు, మెడికల్ క్యాంప్-1, ఎల్.ఇ.డి. లైట్స్-50 ఒక జనరేటర్ ఏర్పాటు చేయబడును. పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం కూడా ఏర్పాటు చేయుట జరుగుచున్నది. గిరి ప్రదక్షణ మార్గము చుట్టూ 200 వరకు తాత్కాలిక టాయిలెట్స్ 29- మెడికల్ క్యాంప్స్, 22 అంబులెన్సులు, 390 ఎల్ .బి.డి.లైట్స్, 0- జనరేటర్స్, 6-పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేయుట జరుగుచున్నది. గిరిప్రదక్షిణం రోజున కొండచుట్టూ స్టాల్స్ నందు సి.డి. ప్లేయర్స్ ఆగకుండా నిరంతరం శ్రీ స్వామివారి భక్తి గీతాలు వినిపించేలా ఏర్పాటు చేయుట జరుగుచున్నది. గిరిప్రదక్షిణ మార్గములలో స్టాల్స్ వద్ద మరియు కొండపైన, కొండదిరువ మరియు వివిధ ప్రదేశముల వద్ద మార్గములు చూపు బోర్డులు ఏర్పాటు చేయుట జరుగుచున్నది. డ్రింకింగ్ వాటర్, శానిటేషన్, టాయిలెట్స్ నిర్వహణ జి.వి.ఎం.సి.వారు ఏర్పాటు, శ్రీస్వామి వారి పుష్ప రథం గిరిప్రదక్షిణం తిరుగు మార్గములలోను 5 డ్రోన్ కెమెరాలతో వీడియోలను చిత్రీకరించుటకు అవసరమైన ఏర్పాట్లు, కొండచుట్టూ గిరి ప్రదక్షిణం మార్గములో ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో తగిన గస్తీ ఏర్పాట్లు, ముందు జాగ్రత చర్యగా తేది.20.07.2024 ఉదయం 6.00గం.ల నుండి తేది.21.07.2024 సాయంత్రం 6.00గం..ల వరకు సింహాచలం, అడివివరం గ్రామము నందు గల మద్యం షాపులను మూయించుటకు చర్యలు గై కొనుట జరుగుచున్నది. కొండచుట్టూ ఏర్పాటు చేయు స్టాల్స్ నందు, అన్నప్రసాద భవనము నందు, క్యూలైన్లు యందు, ప్రసాదముల కౌంటర్లు నందు క్యూలైన్లు సక్రమముగా నడిపించుట, మంచినీటి సరఫరా చేయుటకు సేవా వాలంటీర్ల సేవలు వినియోగించుట జరుగుచున్నది. తేది 21.07 2024న ఆదివారం ఆషాడ పౌర్ణమి సందర్భంగా దేవాలయములో వైదిక కార్యక్రమములు జరుగును. తదుపరి తెల్లవారుఝామున గం.. 3.00ల నుండి రాజగోపురం బయట ప్రాకారము చుట్టూ భక్తులకు ఆలయ ప్రదక్షిణకు అనుమతించబడును. ఉదయం గం.5.30 ని..ల నుండి సాయంత్రం గం.. 4.00ల వరకు నిరంతరాయంగా భక్తులకు దర్శనములు లభించును. తేది 21.07.2024న ఆషాఢపౌర్ణమి రోజున ఉదయం నుండి మధ్యాహ్నం. నిరంతరాయముగా భక్తులకు కదంబం, దద్దోజనం ఏర్పాటు చేశారు. తేది. 20.07.2024న గిరిప్రదక్షిణం మరియు తేది. 21.07.2024 ఆషాడపౌర్ణమి సందర్భముగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల పరిధిలో గల దేవదాయశాఖ మరియు వివిధ దేవస్థానములు నుండి సిబ్బందిని డెప్యూటేషన్ పొందుటకు చర్యలు గైకొనుట జరుగుచున్నది. శ్రీస్వామివారి దర్శనం చేసుకొని బయటకు వచ్చు దక్షిణ మార్గము వద్ద ఉదయం నుండి రాత్రి వరకు దాతలు శ్రీ లక్ష్మీ కాంత్ నాయక్ దాస్, బరంపురం వారిచే ఉచిత ప్రసాదము పంచుటకు ఏర్పాటు చేయుట జరుగుచున్నది. మెట్ల మార్గములో భక్తుల రద్దీని తగ్గించు నిమిత్తము తేది.21.07.2024 ఉదయం గం.4.00లనుండి సాయంత్రం గం.4.00ల వరకు భక్తులను కొండపై నుండి కొండదిగువకు దేవస్థానం మరియు 45 ఆర్.టి.సి బస్సుల ద్వారా ఉచితముగా చేరవేయుటకు ప్రతిపాదించడమైనది. పార్కింగ్ ఏరియాలు కొండదిగువ -29 ప్రదేశములు, కొండపైన-3 ప్రదేశములందు ఏర్పాటు చేయుట జరుగుచున్నది. తేది.09.07.2024న జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో శ్రీయుత జిల్లా కలెక్టరు వారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశము నందు చర్చించి నిర్ణయించిన ఆదేశముల మేరకు ఉత్సవ ఏర్పాట్లు చేయుట జరుగుచున్నది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా జిల్లాలోని అన్ని శాఖల అధికారులు 20వ తేదిన గిరిప్రదక్షిణం, 21 తేదిన, ఆషాడ పౌర్ణమి ఉత్సవమునకు ముందస్తుగా పనులు పూర్తి చేసి, అన్ని శాఖల వారి సమన్వయంతో ఉత్సవం విజయవంతం చేయవలసినదిగా తెలియజేయడమైనది. ఈ సమావేశంలో వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన ఉన్నతాధికారులు పలువురు పాల్గొన్నారు.

## పనసలో 5 లక్షల నిధులతో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

**జిల్లా పరిషత్ నిధులతో 96 మీటర్ల డ్రైనేజీ నిర్మాణానికి సర్పంచ్ కిరసాని మిల్కీ, ఎంపిటిసి సిరగం భాగ్యవతి చేతుల మీదుగా శంకుస్థాపన.**





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 16**

ముంచంగిపుట్టు మండలం, వనుగుమ్మ పంచాయతీ, పనస గ్రామంలో 5 లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులతో 96 మీటర్ల డ్రైనేజీ నిర్మాణానికి వనుగుమ్మ పంచాయతీ సర్పంచ్ కిరసాని మిల్కీ, ఎంపిటిసి సిరగం భాగ్యవతి, ఉపసర్పంచ్ గొల్లోరి సీతారాం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ పనస గ్రామంలో డ్రైనేజీ నిర్మాణానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర 5 లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులు కేటాయించారని, ఆ నిధులతోనే ఈరోజు డ్రైనేజీ నిర్మాణ పనులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించామని తెలిపారు. గ్రామంలో వర్ష కాలంలో వరద నీరు ఇంట్లోకి చొరబడిపోయే పరిస్థితుల్లో డ్రైనేజీ అవసరం నిమిత్తం ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్రను సంప్రదించగా పనస గ్రామ దయనీయ పరిస్థితిని చూసి ఆమె కాదనకుండా 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారన్నారు. పనస గ్రామ కష్టాలు తీర్చినందుకు చైర్పర్సన్ కు గ్రామస్తులతో కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. డ్రైనేజీ నిర్మాణం రెండు రోజుల్లోనే పనులు పూర్తవుతుందని, డ్రైనేజీ నిర్మాణం ద్వారా గ్రామంలో కొంతమేరకైన సమస్య నుండి ఉపశమనం కలుగుతుందనీ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు సొండ కాంతమ్మ, కిరసాని సద్దు, వైసిపి నాయకులు కీరసాని నీలకంఠం, గొల్లోరి దేవా, గ్రామస్తులు సొండ బుద్దు, కమిడి రాజేంద్ర, రామదాసు, రామారావు, సువర్ణ, దోయితారి తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిపరులకు,వ్యక్తిగతంగా రాజకీయ లబ్ధి పొందాలని చూసేవారికి జనసేనలో స్థానం లేదు

**అవకాశవాదులు,స్వార్థపరులకు జనసేనలో అవకాశం ఇవ్వవద్దు**

**ఏ రోజు పార్టీ కోసం పని చేయని వాళ్ళు ఇప్పుడు హడావిడిలు చేస్తే జన సైనికులు సహించరు**

**అరకు పార్లమెంట్,పాడేరు అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరి గంగులయ్య**



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి, పెన్ పవర్,జూలై 16**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో జనసేన పార్టీ అధికారంలో భాగస్వామ్యం అయిననాటి నుండి కొంతమంది అవకాశవాదులు, స్వార్థపరులు,ఏ రోజు పార్టీకి పనిచేయని వాళ్ళు ఏ కార్యక్రమానికి క్రియాశీలక భాగస్వామ్యం కాని వాళ్ళు ఈ మధ్యకాలంలో వివిధ రకాలుగా రాజకీయంగా హడావిడి,హల్ చల్ చేస్తూ జనసేన శ్రేణులపై ఆధిపత్యం పొంది వ్యక్తిగతంగా రాజకీయ లబ్ధి పొందాలని భావిస్తున్నారు. అటువంటి వారిపైన జన సైనికులు అప్రమత్తంగా ఉండాలని అరకు పార్లమెంట్,పాడేరు అసెంబ్లీ జనసేన ఇంచార్జ్ డాక్టర్ వంపూరి గంగులయ్య పిలుపునిచ్చారు.ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ నిజానికి కష్టకాలంలో పార్టీని భుజాలపై వేసుకొని కష్టపడ్డ వారిపై తప్పుడు ప్రచారం చేస్తూ ఇతర పార్టీల నాయకులతో కలిసి చేస్తున్న రాజకీయ కుతంత్రాలపై జనసేన పార్టీ నాయకులు,జన సైనికులు అప్రమత్తంగా ఉండాలి అని అన్నారు. రాజకీయంగా ప్రతి ఒక్కరూ విచక్షణా జ్ఞానం కలిగి ఉండాలి, జరుగుతున్న కుట్రలను, కుతంత్రాలను పసికట్టే ఆలోచన విధానం కలిగి ఉండాలని ఆయన అన్నారు. అలాగే జనసేన పార్టీలో అవినీతి మరకలు లేని, రాజకీయంగా ఎదగాలనుకునే వారు ఎవరైనా ఏ పార్టీ వారైనా చేరవచ్చునని, జనసేన సిద్ధాంతాలకు లోబడి, అదికూడా స్థానిక నాయకత్వం, మండల, నియోజకవర్గ నాయకులతో కలిసి పనిచేస్తూ, ప్రజలు పార్టీ మన్ననలు పొందాలి.ఇది అందరికీ సంతృప్తికరమైన ఆమోదయోగ్యం అవుతుంది అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఏ రాజకీయ కార్యక్రమాలైనా ఆ యొక్క పార్టీల విధివిధానాలను అనుసరించి కార్యక్రమాలు చేయవచ్చు. ప్రజలతో మమేకం కావచ్చు.కానీ పార్టీ మూల సిద్ధాంతాలకు లోబడే ఉండాలనే షరతుతో మాత్రమేనని గ్రహించాలి అన్నారు.జనసేన పార్టీ ఎటువంటి నియమ నిబంధనాలతో సిద్ధాంతాలతో నడుస్తుందో నీతి,నియమాలు, నైతిక విలువలు,క్రమశిక్షణకు సంబంధించి రోజువారి పార్టీ అధినేత ప్రసంగాలు వింటూనే ఉంటారు అన్నారు. విరుద్ధ భావాలు కలిగిన వ్యక్తులకు ఈ పార్టీలో స్థానం లేదని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పినట్లుగా రాజకీయ రణక్షేత్రంలో నాయకునిగా నిలబడాలంటే ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై ప్రత్యక్ష పోరాటం చేయాలి.ఇది నాయకుడిగా మొదటి బాధ్యత అన్నారు. అలా కాదని ప్రజా సమస్యలపై తనదైన శైలిలో పోరాడే నాయకులపై బురద చల్లే ఆలోచన చేయటం రాజకీయాలు కానే కాదు. నాయకుల లక్షణం అంతకంటే కాదు అని అన్నారు. వారు కచ్చితంగా కౌరవ సైన్యాన్ని ముంచిన శకుని వారసులుగా మనం భావించవచ్చు అని అన్నారు.చేతనైతే ప్రజల ఆదరాభిమానాలు పొందాలి కానీ అందుకు విరుద్ధంగా అవకాశవాదులు స్వార్థపరులు జనసేన శ్రేణులపై అజమాయిషి చేస్తామంటే ఊరుకునేది లేదు అన్నారు. అటువంటి పన్నాగాలతో వచ్చే నాయకులని పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదు. ఈ విషయం మేము చెప్పేది కాదు పార్టీ అధిష్టానం యొక్క మార్గ నిర్దేశం అని గమనించాలని తెలిపారు.పార్టీ నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని,పార్టీకి నష్టం జరిగే విధంగా ప్రవర్తించే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం తప్పదు.పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గ మండల స్థాయి నాయకులు చేపట్టే కార్యక్రమాలు మాత్రమే అధికారికం.వ్యక్తిగత ఎజెండాతో తమకు తామే నాయకులమని తిరిగి వారితో జాగ్రత్తగా ఉండాలని జన సైనికులు వీర మహిళలు జనసేన కార్యకర్తలు ఇది గ్రహించాలని డాక్టర్ వంపూరి గంగులయ్య అన్నారు.

## కమనీయం అప్పన్న కల్యాణం సింహాచలం





**సింహాచలం, పెన్ పవర్, జులై 16**

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## మొండిగేడ్డ సచివాలయంలో తాత్కాలిక ఆధార్ సెంటర్ ప్రారంభం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 16**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం మొండిగడ్డ సచివాలయ కేంద్రంలో తాత్కాలిక ఆధార్ కేంద్రాన్ని ఎంపీపీ బోయిన కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాల నిర్వహణ కోసం తప్పనిసరిగా ఆధార్ నమోదు చేసుకుంటుందని, కావున ప్రతి ఒక్కరూ ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ఆధార్ కార్డ్ అప్డేట్, ఆధార్ లో తప్పొప్పులు సరిదిద్దుకోవటం వంటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని మొండిగడ్డ చుట్టుపక్కల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిబాబు, బి వెంకట్, జంట బాలన్న, వీఆర్వో సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో ఆకాశవాణి కేంద్రం



**చింతపల్లి జులై 16 పెన్ పవర్**

చింతపల్లి మన్యం ప్రజలకు ఆకాశవాణి ఎఫ్ఎం రేడియో ప్రసారాలు అందుబాటులోకి రానున్నాయి ఆదివా సుల వినోదాన్ని పంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఆకాశవాణి (ఆల్ ఇండియా రేడియో) అధికారులు చింతపల్లి కేంద్రంగా రిలే స్టేషన్ నిర్మాణానికి 12.5 కోట్లు మంజూరు చేసింది వచ్చే ఏడాదికి గిరిజన ప్రజలకు ఎఫ్ఎం రేడియో సేవలో అందుబాటులో రానున్నాయి.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పి



**స్టాప్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 16**

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరూ గంజాయి నియంత్రణ, ప్రత్యామ్నాయ పంటలు, క్రైమ్ రేటు తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలు, లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం, ఉద్యోగ ఉపాధి తదితర అంశాలపై చర్చించారు.

# కార్మికుల రక్షణే ప్రధాన ధ్యేయంగా

# ప్రాణ నష్టం లేని విధంగా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి

### క్రైసిస్ మేనేజ్మెంట్ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్







**విశాఖసిటి, పెన్ పవర్ జూలై 16**

ప్రాణ నష్టం లేని విధంగా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని, అన్ని చోట్లా ఆటోమెటిక్ అలారం మెకానిజం ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను, కంపెనీల యాజమాన్యాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. రెండు కిలోమీటర్ల పరిధి వరకు ప్రమాద జోన్ గా గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయా పరిశ్రమల్లో పని చేసే సిబ్బందిని, చుట్టు పక్కల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని చెప్పా రు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో మంగళవారం ఉదయం వివిధ విభాగాల అధికారులతో జిల్లా క్రైసిస్ మేనేజ్మెంట్ గ్రూప్ మీటింగ్ నిర్వహించా రు. పరిశ్రమల్లో పాటించాల్సిన భద్రతా ప్రమాణా లపై పలు మార్గదర్శకాలు జారీ చేశారు. తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహించాలని, ప్రమాదాల నివార ణకు చర్యలు చేపట్టాలని సూచించారు. అక్కడ పని చేసే సిబ్బందికి ప్రమాదాల నుంచి తప్పిం చుకోవటం ఎలా అనే అంశంపై శిక్షణ ఇప్పటిం చాలని చెప్పారు. ఆయా కంపెనీల్లో పని చేసే సిబ్బందికి, కార్మికులకు తప్పనిసరిగా భీమా పాలసీ చేయించాలని ఆదేశించారు. ఆరోగ్యకర వాతావరణంలో కార్మికులు పని చేసుకునేలా వసతులు కల్పించాలని, పర్యావరణ హిత విధానాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కంపెనీ యా జమాన్యాలకు కలెక్టర్ సూచించారు. కార్మికులు, ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నా రు. అన్ని చోట్లా ఎమెర్జెన్సీ రెస్పాన్స్ టీంలను నిత్యం అందుబాటులో ఉంచాలని, ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా వ్యవరించాలో తగిన శిక్షణ అందించాలని సూచించారు. కార్మికులు, ప్రజల ప్రాణాల విషయంలో ఎవరూ ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించడానికి వీలు లేదని కలెక్టర్ ఈ సంద ర్భంగా హెచ్చరించారు. ఈ క్రమంలో ఆయా కం పెనీలు చేపడుతున్న భద్రతా ప్రమాణాల గురిం చి ఒక్కొక్కరు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఫ్యాక్టరీల చీఫ్ ఇన్స్పెక్టర్ సురేశ్, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం గణపతి, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దయాల్ నగర్ గ్రామం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ ఎస్ రాజారావు పుట్టినరోజు వేడుకలు





**గాజువాక, పెన్ పవర్ జూలై 16**

74 వ వార్డు దయల్ నగర్ క్వారీ రోడ్డు కమ్యూనిటీ హాల్ ప్రాంగణం లో డా: ఎస్ రాజారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా సాగాయి దీనికి ముఖ్య అతిధులుగా మాజీ గాజువాక శాసనసభ్యుడు తిప్పల నాగిరెడ్డి,74 వ వార్డు కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశి రెడ్డి పాల్గొన్నారు ముందుగా కేక్ కట్ చేసి కార్యక్రమం ప్రారంభించారు. నాగిరెడ్డి మాట్లాడుతూ రాజారావు ఎంతోమందిని జిల్లా నుంచి ఆంధ్ర వరకు ఆంధ్ర నుంచి ఇండియా వరకు బాడీ బిల్డర్ గా తయారు చేశారు దానికి నేను గర్వపడుతున్నాను తిప్పల వంశి రెడ్డి మాట్లాడుతూ రాజారావు 30 సంవత్సరాల కిందటే సౌత్ ఇండియా బాడీ బిల్డర్ గా అలాగే 85 లో మిస్టర్ ఆంధ్రగా టైటిల్ తీసుకున్నారు ప్రస్తుతం ఇండియా కోచ్గా జాతీయ రిఫ్రీగా జిల్లా అధ్యక్షులుగా ఆంధ్ర ఉపాధ్యక్షుడుగా కొనసాగుతూ సత్య హెల్త్ కేర్ జిమ్ అధినేతగా ఎంతో మందిని మన ఇండియన్ బాడీ బిల్డర్ గా తయారు చేస్తున్నందుకు నాకు ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు దయాల్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సమక్షంలో పిల్లలు ల కు మిఠాయి లు వృద్ధులకు చీరలు మరియు అనాథ పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేయటం జరిగింది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గంట్యాడ గురుమూర్తి. ఎన్ వై నాయుడు. గంట్యాడ గోవిందా. సంపూర్ణం. చదరం మురళి కృష్ణ,సీకు రమణ, జయకృష్ణ, శంకర్రావు, పి. ఎం. నాయుడు, పి. ఎం. ఎల్. నాయుడు,కోరి రోడ్డు గ్రామ పెద్దలు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో స్టాప్ డయేరియా డెంగు వ్యతిరేక మాసోత్సవాలు

### *జూన్ 2 కమిషనర్ శైలజా వల్లి*



**ఆరిలోవ,పెన్ పవర్, జూలై16**

ఆరిలోవ 13వ వార్డు పైనాపిల్ కాలనీ జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీలో స్టాప్ డయేరియా డెంగు వ్యతిరేక మాసోత్సవాలు కార్యక్రమం జోన్ 2 కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలనుదేసించి జోన్ 2 కమిషనర్ శైలజ వల్లి మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచుకోవాలని కాలీ కొబ్బరిబండాలు టైర్లు ప్లాస్టిక్ సీసాలు గిన్నెలు ఇతరత్రా సామాన్లలో వర్షపునీరు నిలవ ఉండకుండా చూడాలని, కాలువలో నీటి ప్రవాహానికి అడ్డుగా చెత్తలు వేయరాదని, జ్వరం తలనొప్పి విరోచనాలు బారిన పడినప్పుడు డాక్టర్లు సంప్రదించాలని ప్రభుత్వ వైద్యులు పీహెచ్ఈలో అందుబాటులో ఉన్నారని అత్యవసర సమయంలో వైద్యులను వైద్య సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. వార్డులోని పలు ప్రాంతాలను ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జేఎంహెచ్2 డాక్టర్ కిషోర్. మలేరియా ఇన్స్పెక్టర్ ఎ మంగరాజు. సానిటరీ ఇన్స్పెక్టర్ ఎస్ రామారావు స్థానిక ప్రజలు టిడిపి నాయకులు పోత్రకొండ ధర్మారావు సురేష్ . మలేరియా జీవీఎంసీ శాలరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ములగాడ గ్రామ దేవత శ్రీ కుంచాలమ్మ తల్లి

### అంగరంగ వైభవంగా కుంచమ్మ తల్లి ఏకాదశి మహోత్సవాలు

### శ్రీశ్రీశ్రీ ఉంచుమాంబ అమ్మవారి పండగ మహోత్సవంలో ఊరేగింపు








**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 16**

జీవీఎంసీ పరిధి పశ్చిమ నియోజకవర్గం ములగాడ గ్రామంలో శ్రీ కుంచుమాంబ అమ్మవారి ఏకాదశి మహోత్సవాలు జులై 16 మంగళవారంతో ఘనంగా వేడుకలు ముగిసాయి, అమ్మవారి పండగ సందర్భంగా ఉదయం అమ్మవారికి శుద్ధ జలాలతో అభిషేకం చేసి పంచామృత అభిషేకాలు చేసి అమ్మవారికి వేకువ జాము నుంచి భక్తు లు క్యూలైన్లో నిల్చని అమ్మవారిని దర్శించుకు ని తీర్థప్రసాదాలు పొందారు, సాయంత్రం ఊరే గింపులో గరిడి, మహిళల కోలాటం, తీన్మార్, అమ్మవారి అష్టాదశ మేష దారణలో భక్తులను కనువిందు చేశారు, ప్రముఖులు అనేకమంది విచ్చేసి అభిమాని ఆశీర్వచనాలు పొందారు, ములగాడ ఉత్సవ కమిటీ, యువతీ యువ కులు మహిళలు ప్రజలు భక్తులు అనేకమంది పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు పొంది ఆశీర్వాదం పొందారు.

## గుర్రాల గొందిలో ఘనంగా చర్చి ప్రారంభోత్సవం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 16**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయతీ గుర్రాల గొంది గ్రామంలో మంగళవారం ఇండియన్ మినిస్ట్రీ సొసైటీ(ఐఎంఎస్) తమిళనాడు వారి ఆధ్వర్యంలో సుమారు 13 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన చర్చిని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తమిళనాడు నుండి ఆర్ ఎఫ్ సి రెవరెండ్, ఏ.జాకబ్,జయరాజు పాల్గొని చర్చి ప్రారంభోత్సవాన్ని చేశారు. అతిథులుగా పాల్గొన్న దైవజనులు సువార్తను ప్రకటిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎస్ ఫీల్డ్ ఇంచార్జ్ వి రాజేష్ పాల్, పాస్టర్ మర్రి మోషే, కె క్రిస్టియన్ రాజు,వంటల జేమ్స్,చింతపల్లి ఫీల్డ్ సేవకులు పాల్గొన్నారు. చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో సుమారు 200 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పాస్టర్ ఎం వసంతపాల్ చర్చి ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, మారుమూల గ్రామమైన మా గుర్రాల గొంది గ్రామంలో చర్చి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన ఇండియన్ మినిస్ట్రీ సొసైటీ వారికి రుణపడి ఉంటామని తెలిపారు.

## రాజేంద్రపాలెంలో దోమల నివారణకు ఫాగింగ్

**కొయ్యూరు పెన్ పవర్ జూలై 16**

ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామాల్లో ఎక్కడి పడితే అక్కడ నీరు నిలవలు ఎక్కువై, దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో నివారణకు గాను ఎంపీడీవో లాలం సీతయ్య, ఈవోపీఆర్డి ప్రసాద్ ఆదేశాలతో పంచాయతీల్లో అధికారులు చర్యలు ప్రారంభించారు. స్థానిక సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్ల నేతృత్వంలో ఇప్పటికే మండలంలోని వివిధ పంచాయతీల్లో దోమల నివారణ మందు ఫాగింగ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన రాజేంద్రపాలెం లో సర్పంచ్ పీట సింహాచలం పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, సి హెచ్ ఓ ప్రశాంత్, సచివాలయ ఏఎన్ఎం రాజి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాగ సుధా, మహిళా పోలీస్ భవాని, సిహెచ్ డబ్ల్యు తదితరుల సమక్షంలో ఫాగింగ్ చేశారు. అలాగే మీరు నిల్వలు ఉన్న ప్రదేశాలను గ్రావెల్తో పూడ్చే చర్యలు చేపట్టారు.



# పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు చేతులు మీదగా..
# ఏపీఎస్ఆర్టీసీ నూతన బస్ సర్వీసులు ప్రారంభం

## ఎమ్మెల్యే చిరకాల వాంఛ తీరిన వేళ






**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 16**

పశ్చిమలో అభివృద్ధి పరవళ్ళు తొక్కుతుంది. ఎమ్మెల్యే గణబాబు చిరకాల వాంఛను ఏపీఎస్ ఆర్టీసీ నూతన బస్ సర్వీసులను ప్రారంభించి, ఈరోజు తీర్చుకున్నారు. జీవీఎంసీ 89వ వార్డు, కొత్తపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు ఆధ్వర్యంలో పాత గోపాలపట్నం, చంద్రనగర్, యల్లపువాణిపాలెం, కొత్తపాలెం, నరవ ప్రాంతాల మిదిగా సబ్బవరం పోవు 300 ఎన్ నెంబర్ గల నూతన బస్ సర్వీసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి పాత గోపాలపట్నం, చంద్రనగర్, యల్లపువాణిపాలెం, కొత్తపాలెం ప్రాంతంలో బస్ సర్వీసులు నడపడం ద్వారా ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, ఈ ప్రాంతంలో బస్ సర్వీసులు నడపడం నాకు ఎంతో ఆనందం కలిగించిందని తెలిపారు. ఆర్టీసీ యాజమాన్యం కూడా అడిగిన వెంటనే బస్ సర్వీసులు ప్రారంభించినందుకు ఆర్టీసీ యాజమాన్యనికి కృతజ్ఞతలు తెలియజేశారు. బస్ సర్వీసులు ప్రారంభంలో మాకు సకరించిన రైల్వే అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రాంత ప్రజలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతి రోజు ఆర్టీసీ సర్వీసులు నడపడానికి మీ సహకారం అందించాలని కోరారు. ఈరోజు ఆర్టీసీ బస్సు ప్రయాణ సేవలను చంద్రనగర్ లో ఎమ్మెల్యే ప్రారంభించడం వలన ఎప్పటి నుండో పెండింగ్లో ఉండిపోయిన ఈ సమస్య ఈరోజుతో తీరడంతో ప్రజలు ఆనందంతో గణబాబుకి అభినందనలు తెలియజేశారు. అన్ని విధాలా సకరించిన అధికారులకు గణబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రివిజినల్ మేనేజర్ అప్పల రాజు, డిప్యూటీ సిటిఎం సత్యనారాయణ, ఎస్ ఎం ఎల్ డిపో డిఎం రాజశేఖర్, టీడీపీ వార్డ్ కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, బొమ్మిడి రమణ, టీడీపీ, జనసేన,బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### స్త్రీఅభ్యున్నతికై కృషి చేసిన మహనీయురాలు
## దుర్గాబాయి దేశ్ ముఖ్
### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం విజయభారతి




**చింతపల్లి జులై 16 పెన్ పవర్**

స్త్రీల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేసిన మహనీయురాలు దుర్గాబాయి దేశ్ ముఖ్ అని చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం విజయ భారతి అన్నారు. మంగళవారం కళాశాలలో స్వాతంత్ర సమరయోధురాలు, న్యాయవాది, సామాజిక కార్యకర్త దుర్గాబాయి దేశ్ ముఖ్ 115వ జయంతి వేడుకలు ఆమె ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయ భారతి మాట్లాడుతూ దుర్గాబాయి 12 సంవత్సరాల వయస్సులోనే ఆంగ్ల మాధ్యమ విద్యకు నిరసనగా పాఠశాలను విడిచిపెట్టిందనీ, బాలికలకు హిందీ విద్యను ప్రోత్సహించడానికి ఆమె రాజమండ్రిలో బాలికా హిందీ పాఠశాలను ప్రారంభించిందన్నారు. బ్రిటిష్ పాలన విముక్తి కోసం భారతదేశ స్వాతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీకి ఆమె అనుచరురాలని, శాసనోల్లంఘన ఉద్యమం సమయంలో గాంధీ నేతృత్వంలోని ఉప్పు సత్యాగ్రహ కార్యక్రమాలలో పాల్గొన్న ఆమె ప్రముఖ సంఘ సంస్కర్తగా ఉన్నారని, ఆ ఉద్యమంలో మహిళా సత్యాగ్రహీలను నిర్వహించడంలో ఆమె కీలకపాత్ర పోషించారనీ వివరించారు. అనంతరం కళాశాల ఇన్చార్జ్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ దుర్గాబాయి దేశ్ ముఖ్ భారత స్వాతంత్ర సంగ్రామంలో అలుపెరుగని పోరాటం చేసిన వీర వనిత, సంఘసంస్కర్త, రచయిత్రి, న్యాయవాది, సామాజిక కార్యకర్త, రాజకీయ ఉద్యమకారిణి అని, ఆమెను భారతదేశంలో సామాజిక సర్వీస్ మదర్ గా పిలిచేవారని, ఆమె నేషనల్ కౌన్సిల్ ఆఫ్ వుమెన్ ఎడ్యుకేషన్ కు మొదటి చైర్పర్సన్ గా వ్యవహరించిందని పేర్కొన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థిని విద్యార్థుల ఉన్నతమైన చదువులు చదువుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు నాగేశ్వరరావు మాట్లాడుతూ దుర్గాబాయి దేశ్ ముఖ్ చిన్ననాటి నుండే స్వాతంత్ర పోరాటంలో చురుకుగా పాలుపంచుకుని తన12 వ ఏండ్ల వయసులో ఆంగ్ల విద్యపై పోరాటం ప్రారంభించిందని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాస పాత్రుడు, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలైన లీలా పావని, జువాలాజి అధ్యాపకులు డాక్టర్ వి రమణ, కెమిస్ట్రీ అధ్యాపకురాలు సంతోషి, ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ కేజియా, అధ్యాపక సిబ్బంది, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ ఆత్మీయ వీడ్కోలు
# ఘనంగా సన్మానించిన ఆర్మ్ రిజర్వ్ పోలీస్ అధికారులు






**విశాఖపట్నం, పెన్ పవర్, జూలై 16**

జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ ఆత్మీయ వీడ్కోలు, సన్మాన సభ ఆర్మ్ రిజర్వ్ పోలీస్ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఆర్మ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది సహకారం అనకాపల్లి జిల్లా పోలీస్ కు వెన్నెముక వంటిదని జిల్లా ఎస్పీ అన్నారు. విశాఖ, కైలాసగిరిలో అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ సాధారణ బదిలీల్లో భాగంగా అనంతపూర్ జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా విశాఖపట్నం, కైలాసగిరి ఆర్మ్ రిజర్వ్ పోలీస్ మైదానం నందు ఆత్మీయ వీడ్కోలు, సన్మాన సభ కార్యక్రమంలో ఏ.ఆర్ డీ ఎస్పీ పి.నాగేశ్వరరావు సారథ్యంలో ఆర్మ్ రిజర్వ్ సిబ్బంది ఎస్పీకి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించడంలో, నాటు సారా, గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంలో మరియు ఎన్ఫోర్స్మెంట్ అమలు చేయడంలో, భద్రత, బందోబస్తు మరియు ఎన్నికల విధులలో ఆర్మ్ రిజర్వ్ సిబ్బంది జిల్లా పోలీస్ శాఖకు వెన్నెముకగా నిలిచిందని అభినందించి, తాను విజయవంతంగా విధులు నిర్వహించేందుకు సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ యస్.అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, కుమారస్వామి, మన్మధరావు, సతీష్, నరసింహమూర్తి మరియు సంజీవరావు తదితర అధికారులు సిబ్బంది పాల్గొని జిల్లా ఎస్పీని ఘనంగా సన్మానించారు.

# పంచముఖి ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు

### చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ ఆలయం ప్రాంగణంలో ఉన్న పంచముఖి ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు

**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 16**

భీమిలి నియోజకవర్గ పరిధి మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం ప్రాంగణంలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారికి ఆషాడ మాసం శుక్ల పక్షం దశమి మంగళవారం సందర్భంగా నిత్య అర్చనలతో ప్రారంభించి, పంచముఖ ఆంజనేయ స్వామి వారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషే కం నిర్వహించి అలంకరణ చేసి అనంతరం నాగవల్లీ ధళార్చన, సుంధూరార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల మూర్తి శర్మ, హరి స్వామి తదితరులు జరిపించి, నీరాజన మంత్రపుష్పం స్వామి వారికి సమర్పించి,



భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు, ఈ సందర్భంగా మధురవాడ యం.వి.వి సిటీ నివాసి శ్రీ కమలాకర్, శ్రీమతి ప్రమీల దేవి కుటుంబ సభ్యులు సహాకారంతో ఏర్పాటు చేసిన పులిహోర ప్రసాదం స్వామి వారికి నైవేద్యంగా సమర్పించి అనంతరం భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీదుర్గాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు ఎస్.ఎన్.మూర్తి సెక్రటరీ నాగోతి తాతారావు, కమిటీ సభ్యులు,పిళ్లా వెంకట రమణ, పోతిన పైడిరాజు, గూడెల రాజు, మరియు దుక్క అప్పారావు, సుందర శ్రీను, పోతిన రాంబాబు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



### భారీ వర్షాలకు ఇల్లు కూలిన రైతుకి
# నిత్యవసర సరుకులు అందజేసిన వైసీపీ నాయకులు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై16**

గూడెం కొత్తవీధి మండలం దారకొండ పరిధిలోని దుప్పులవాడ పంచాయతీ దుప్పులవాడ గ్రామంలో భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయి వీధిని పడ్డ వంతల శుక్ర( అర్జున్) రైతుకి పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు జి.కే వీధి జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరి,వైస్ ఎంపీపీ ఆనంద్,ఎంపీటీసీ పసుపులేటి నాగమణి,రైతు గ్రామానికి చేరుకొని 50 కేజీల బియ్యం ఇతర నిత్యావసర సరుకులు,2000 రూపాయల నగదు అందజేశారు.ఈ విషయం తెలుసుకొని బాదిత రైతు గ్రామానికి వచ్చి నిత్యావసర సరుకులు నగదు అందజేసినందుకు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకి,మండల నాయకులకి రుణపడి ఉంటామని వంతల శుక్ర ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దుప్పులవాడ సర్పంచ్ కిల్లో కుమారి,స్థానిక ఎంపిటిసి సి.హెచ్ ఉల్లాస్ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## హెల్మెట్ వాడకంపై 18 న 'వన్-కె వాక్

### ఆలపాటి గిరిధర్ , డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**విశాఖ సిటి , పెన్ పవర్ జూలై 16**

ద్విచక్ర వాహనం నడిపే ప్రతి వాహనదారుడు తప్పక హెల్మెట్ ధరించాలని అందుకు సంబంధించి అవగాహన కార్యక్రమం జూలై 18 న గురువారం నిర్వహిస్తున్నట్లు ఆలపాటి గిరిధర్ , డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి , విశాఖపట్నం వారు మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. గౌరవనీయమైన ఉన్నత న్యాయస్థానం యొక్క ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే కార్యక్రమం లో భాగంగా విశాఖ జిల్లా మొత్తం అధికార పరిధిలో న్యాయవాదులు,, విద్యా ర్థులు ఆధ్వర్యంలో 18 వ తేదీన గురువారం ఉదయం గం.06.30 ని ల నుండి ఆర్కే బీచ్ కాళీమాత ఆలయం నుండి పోలీస్ మెస్ వరకు ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధారణ పై 'వన్-క్ వాక్' ప్రజా ర్యాలీ జరుగునని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికా రులు, న్యాయవాదులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సీలేరు వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి

### గాలికొండ ఎంపిటిసి అంపురంగి బుజ్జిబాబు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై16**

చిన్నారుల తల్లిదండ్రులపై కేకలు వేసిన సీలేరు వైద్యాధికారి పై చర్యలు తీసుకోవాలని గాలికొండ ఎంపీటీసీ బుజ్జిబాబు డిమాండ్ చేశారు.స్థానిక విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ జీకే వీధి మండలం సీలేరులో నివాసం ఉంటున్న స్వామి రమణ కుమారులు ఇద్దరు కు వాంతులు విరోచనాలు జ్వరంతో బాధపడుతూ ఆదివారం రాత్రి 11 గంటలకు వైద్య సేవ నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. ఆస్పత్రిలో నర్స్ పిల్లలు అనారోగ్య పరిస్థితి పై ఫోన్ చేసి వైద్యాధికారికి వివరించింది. వైద్యాధికారి వారి స్థితిగతులపై అడగకుండా వైద్య సేవలు అందించడానికి సత్వర చర్యలు చేపట్టకుండా వైద్య అధికారి తల్లిదండ్రులపై కేకలు వేయడం ఎంతవరకు సమంజసమని బుజ్జిబాబు ప్రశ్నించారు.ఇంత రాత్రి పై తీసుకురావడం ఏమిటని వైద్య అధికారి ఆసుపత్రికి వచ్చి చిన్నారులకు వైద్య సేవలు అందించకుండా ఘర్షణకు దిగడం సరి కాదన్నారు.దీన్ని బట్టి చూస్తే ఏజెన్సీ ప్రాంతం ఆస్పత్రిలో 24 గంటలు వైద్య సేవలు ఎంత బాగా అందుతున్నాయో దీన్ని బట్టి తెలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ విషయంపై కలెక్టర్ స్పందించి డాక్టర్ పై విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ బుజ్జిబాబు డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలు తూనికలు కొలతలపై అవగాహన సదస్సు



**చింతపల్లి జూలై 16 పెన్ పవర్**

ఆంధ్ర ప్రదేశ్ పౌర సరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ వారి ఉత్తర్వుల మేరకు 2024-25 విద్య సంవత్సరంనకు గాను పాడేరు మండలములో గల, ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలో వినియోగదారుని విద్యపై అవగాహన కొరకు, చట్టాలు హక్కులు పరిరక్షణ కోసం 8,9 తగతుల విద్యార్థులతో వినియోగదారుల క్లబ్బులు ఏర్పాటు చేసారు. ప్రధాన కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ సేవారంగంలో ప్రధాన శాఖలు పనితీరు వివరిస్తూ సేవ నిర్లక్ష్యం, అలసత్వం పట్ల అవగాహన కల్పిస్తూ, వస్తువుల నాణ్యత ప్రమాణాలు, తూనికలు, కొలతలు, పదార్థాల తయారీ గడువు తేది చూసుకొని రశీదులుతో వస్తువు వినియోగం పొందినప్పుడు అసంతృప్తి చెందిన యెడల కంజ్యూమర్ ఫోరంకు ఫిర్యాదు చేస్తే సమస్యా పరిష్కారం, నష్టపరిహారం కూడా పొందవచ్చన్నారు. త్వరలో వినియోగదారుల చట్టాలు హక్కులకై నిర్వహించే ప్రతిభా పోటీల్లో పాల్గొని పాఠశాలకు, తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థుల ఆహారపు విషయంలో బయట దుకాణాల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసే ప్రతి వస్తువు నాణ్యత లోపం గుర్తించి నాణ్యత ప్రమాణాలు ప్రభుత్వ అనుమతి పొందిన ఆహార పదర్థాలనే ఉపయోగించాలని, కల్తీ, నకిలీ వస్తువులు ఉపయోగించ కూడదన్నారు. దుకాణాల లో గుర్తిస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ రావు, క్లబ్ ఇన్చార్జిలు, సిబ్బంది పాల్గొన్నారు.